క్లుప్తంగా

ఉచిత దంత వైద్యశిబిరం



తెనాలి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ లైబ్రరీ హాలులో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ పర్యవేక్షణలో డాక్టర్ హరిప్రియ యార్లగడ్డ విద్యార్థులకు వైద్య పరీక్షలను చేశారు. విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తున్నట్లు డాక్టర్ రామ్‌చంద్ చెప్పారు. మానవత సభ్యులు డీవీ సోమయ్యశాస్త్రి, డాక్టర్ రాజీవ్, కె.జయశ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్‌వీ శర్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీ వేడుకలు



తెనాలిరూరల్: తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో సోమవారం రాత్రి గ్యార్మీ జెండా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముస్లిం బజారులో జరిగిన జెండా ఉత్సవంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జెండా వద్ద ముస్లిం మత పెద్దలు ఆశీస్సులు అందజేశారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతో పాటు ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరికరాలు పంపిణీ



తెనాలిటౌన్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు చెవి, ముక్కు కంటి పరీక్షలు జరిపారు. కళ్ల సమస్యలు ఉన్న వారికి కళ్లజోళ్లు, చెవి సమస్యలు ఉన్నవారికి చెవి పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మధుబాబు, లాస్య, నివేదిత, పావని, సుజాత, సిబ్బంది సంగీత, రాహుల్, సుబ్బలక్ష్మి, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

స్వధార్‌లో ఉచిత వైద్య శిబిరం



తెనాలి: యాంటీ బయాటిక్ డే సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హ్యాపీ హెల్త్‌కేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్వధార్ కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు, ఆరోగ్య జాగ్రత్తలపై బ్రోచర్‌లను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ తెనాలి చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి మాట్లాడుతూ స్వధార్ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి రెడ్‌క్రాస్ తరఫున అవసరమైన సాయం అందిస్తామని చెప్పారు. డాక్టర్ పావనీ ప్రియాంక, ప్రియదర్శిని కాలేజి హెచ్‌వోడీ లావణ్య, విద్యార్థులు అఖిల్, రాజు నాయక్, చందనప్రియ, కల్యాణి, రెడ్‌క్రాస్ కోశాధికారి నాళం శ్రీమన్నారాయణమూర్తి, హ్యాపీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబులపై కేసులు



తెనాలిరూరల్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారికి రూరల్ పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, కేసులు నమోదు చేశారు. తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామ సమీపంలో, తెనాలి నుంచి బాపట్ల చినపరిమి వెళ్లే డొంక రోడ్డులో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ఆరుగురిని రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి గుర్తించారు. వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు కేసులు నమోదు చేశారు.

ఇసుక లారీ స్వాధీనం

చందోలు(కర్లపాలెం): ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలించే వారిపై కఠిన చర్యలు తీసకుంటామని చందోలు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా రహదారిపై ఇసుక తరలిస్తున్న లారీని గుర్తించి సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఆయన మంగళవారం తెలిపారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి



లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చెన్నకేశవులు, జెడ్పీటీసీ ఉమాప్రణతి

తెనాలిటౌన్: రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగనే ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు అన్నారు. రూరల్ మండలం కొలవరంలోని సచివాలయం-2 పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెన్నకేశవులు మాట్లాడుతూ గ్రామంలో లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల కింద రూ.31 కోట్ల నగదు ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ బండికళ్ల ప్రసాద్, ఉప సర్పంచ్ షేక్ మాబు సాహెబ్, ఇన్‌చార్జి ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి.సుభాష్ చంద్రబోస్, ఎరుకలపూడి సొసైటీ చైర్మన్ మైలా మురళీ మోహన్, ఎరుకలపూడి సర్పంచ్ చందు శాంతికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం

తెనాలిటౌన్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 18వ వార్డులోని మార్కెట్ సమీపంలోని 22వ సచివాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిందన్నారు. 18వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ షేక్ గౌస్య మాట్లాడుతూ తన వార్డులో ఇప్పటి వరకు రూ.21.50కోట్లతో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల జాబితా బోర్డును చైర్‌పర్సన్ రాధిక ఆవిష్కరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్-1 మద్దాలి శేషాచలం, మున్సిపల్ మేనేజర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



22వ సచివాలయంలో లబ్ధిదారుల బోర్డు ఆవిష్కరణ

నేడు చినరావూరులో...

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణ పరిధిలోని 14వ వార్డు చినరావూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చినరావూరు తోట-1 సమీపంలోని సచివాలయం వద్ద సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను ఆవిష్కరించనున్నట్లు వివరించారు. కౌన్సిలర్లు, అధికారులు పాల్గొనాలని కోరారు.



బొమ్మువానిపాలెం సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పద్మావతి, కన్వీనర్ పోతిరెడ్డి

సీఎం జగన్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు

బొమ్మువానిపాలెం(కొల్లిపర): పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమం, అభివృద్ధి బోర్డు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పలుచోట్ల వైఎస్సా ర్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికి పార్టీ నాయకులు , గృహసారథులు, వలంటీర్లు సంక్షేమ బుక్‌లెట్ అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు గ్రామంలో పల్లె నిద్ర చేశారు. సర్పంచ్ కొల్లి రజని, బొమ్ము శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ తుమాటి భీమరాణి, అన్నవరపు లంక సర్పంచ్ తోడేటి రాజేశ్వరి ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీకి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు



డాక్టర్ రామ్‌చంద్‌ను సత్కరించిన ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: ఇండస్ట్రియల్ స్కిల్స్‌లో వర్చువల్ ఇంటర్న్‌షిప్స్‌లో స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి. ఏఐసీటీఈ, ఎడ్యు స్కిల్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో గోవాలో నిర్వహించిన స్కిల్ కనెక్ట్ యాన్యువల్ మీట్‌లో కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ ఈ అవార్డులను స్వీకరించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం, ఎన్‌బీఏ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ కె.కె.అగర్వాల్ ప్రారంభించిన ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా గల ప్రముఖ యూనివర్సిటీలు, ఇంజినీరింగ్ కాలేజిలు, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజిల ప్రతినిధులు పాల్గొన్నారు. గూగుల్, ఫోర్టినెట్, పాలో ఆల్టో, ఎరిక్సన్, టెక్ మహేంద్ర వంటి కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. సైబర్ సెక్యూరిటీ, గూగుల్ డెవలపర్, ఏఐ అండ్ ఎంఎల్, ఆర్‌పీఏ, నెట్‌వర్క్ సెక్యూరిటీ వంటి ఇండస్ట్రీ స్కిల్స్ విభాగాల్లో ఆగస్టు 2021 నుంచి ఆగస్టు 2023 వరకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వివిధ యూనివర్సిటీలు, కాలేజీకు అవార్డులు ప్రకటించారు. అన్ని ఇనిస్టిట్యూషన్స్ కేటగిరీలో దేశంలో 34వ ర్యాంక్, డిగ్రీ కాలేజిల్లో దేశంలోనే ఫస్ట్ ర్యాంక్, సౌతిండియాలో బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ డిగ్రీ కాలేజి, పాలో ఆల్టో సైబర్ సర్టిఫికేషన్‌లో బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ డిగ్రీ కాలేజి వంటి ప్రతిష్టాత్మక అవార్డులను ఏఎస్ఎన్ కాలేజి సొంతం చేసుకున్నట్టు విద్యా సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇవికాకుండా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ కాలేజి నమోదైందని చెప్పారు. కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ రామ్‌చంద్‌ను సత్కరించారు.

మా-ఏపీ కార్యవర్గం రద్దు

16న హైదరాబాద్‌లో నూతన పాలకవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న దిలీప్‌రాజా

తెనాలి: మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ (మా-ఏపీ) ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దుచేసినట్లు వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలియజేశారు. కార్యవర్గ పదవీకాలం పూర్తికావటంతో ఎన్నికలకు సమాయత్తం అవుతున్నట్లు చెప్పారు. సంస్థ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. మా-ఏపీ సభ్యులతో ఈ నెల 26న ఉదయం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో జరగనున్న సర్వసభ్య సమావేశంలో నూతన పాలకవర్గ ఎన్నిక ఉంటుందని వివరించారు. యూనియన్‌లో సభ్యులుగా ఉన్న 80 శాతం సాంకేతిక నిపుణులు షూటింగ్‌లకు వెళ్లకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మా-ఏపీ అధ్యక్షురాలిగా చేసిన సీనియర్ నటీమణి కవిత, ఉపాధ్యక్షుడు నరసింహరాజు, కార్యదర్శి అన్నపూర్ణ సంస్థకు చేసిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. కరోనా, అనంతర పరిణామాలతో ఎన్నికలు సకాలంలో జరుపలేకపోయినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అసోసియేషన్‌కు తాము ఎంత మాత్రం వ్యతిరేకం కాదని, తామంతా ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు. ఎన్నికల సమన్వయకర్త, నటుడు మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లోని సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటుచేశామన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

తెనాలిటౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆందోళన చేశారు. సమస్యల పరిష్కరించకపోయినట్లయితే డిసెంబర్ 8 నుంచి అంగన్‌వాడీలు సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సమ్మె నోటీసులకు కార్యాలయ అధికారి ధనలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్షురాలు ఏవీఎన్ కుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని నాలుగు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, పెన్షన్‌తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద కార్యకర్తలకు రూ.5లక్షలు, ఆయాలు రూ.3లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు షేక్ హుస్సేన్‌వలీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు గంగ పుష్ప, హేమలత, నిర్మల, జ్యోతి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలో సమగ్ర వివరాలు తెలియజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

తెనాలిటౌన్: విద్యాశాఖలో అమలు చేయబోయే వార్షిక ప్రణాళికలు, విద్యాహక్కు చట్టం, నూతన జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా లక్ష్యాలను చేరుకునేలా రూపొందించాలని ఎంఈవో ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్‌లో మంగళవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఈవో-1 లక్ష్మీనారాయణ, ఎంఈవో-2 వి.జయంతిబాబు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల అభివృద్ధి ప్రణాళికతో పాఠశాల స్థాయిలో సమగ్ర వివరాలను తెలియజేయాలన్నారు. వార్షిక బడ్జెట్ ప్రణాళికలు 2024-25, 2025-26 ఖచ్చితమైన డేటాను పొందుపరచాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి హ్యాబిటేషన్ ప్లాన్, కాంప్లెక్స్, స్కూల్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పాఠశాల స్థాయిలో పూర్తి చేసిన డేటా మొత్తాన్ని క్రోడీకరించి మండల ప్లాన్ నిర్ణీత గడువులోగా ఈ నెల 30వ తేదీ లోపు జిల్లా కార్యాలయానికి పంపించేందుకు సహకరించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అర్బన్, రూరల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

24 నుంచి కేంద్ర పథకాలపై గ్రామాల్లో అవగాహన

కొల్లిపర: వివిధ రకాల కేంద్ర పథకాల అమలుపై ఈ నెల 24నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షెడ్యూలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24న బొమ్మువానిపాలెం, అన్నవరం, 25న తూములూరు, హనుమాన్‌పాలెం, 26న వల్లభాపురం, అత్తలూరివారిపాలెం 27న మున్నంగి, దంతలూరు, 28న పిడపర్రు , పిడపర్తిపాలెం, 29న చక్రాయపాలెం, చెముదుబాడు, 30న దావులూరు, దావులూరిపాలెం డిసెంబరు 1న అత్తోట, కుంచవరం 2న చివలూరు, శిరిపురం 4న కొల్లిపర, అన్నవరపులంక ఆయా గ్రామాల్లో నోడల్ అధికారుల సమక్షంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని, పథకాల గురించి వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నాంచారయ్య, ఈఓపీఆర్డీ శంకరరావు, పరిపాల ఏవో వి.చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూదనరెడ్డి , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తగిన అనుమతులతోనే ప్రైవేటు వెంచర్లు

- నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటాం
- నగర కమిషనర్ కీర్తి చేకూరి



వెంచర్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూ నగర్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రైవేట్ వెంచర్లు, లే అవుట్లు తగిన అనుమతులతోనే ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే పట్టణ ప్రణాళిక అధికారులు తొలగింపు చర్యలు తీసుకుంటారని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం వాసవి నగర్‌లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న లే అవుట్, శ్రీనగర్‌లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన అపార్ట్మెంట్‌లను తనిఖీ చేసి తదుపరి అనుమతులపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, పట్టణ ప్రణాళిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంచర్ల రోడ్ వైడెనింగ్ పోర్షన్, అంతర్గత రోడ్ల వెడల్పు, ప్లాట్ల కొలతలు, మార్ట్ గేజ్ ప్లాట్లు, యుటిలిటీ ఏరియా, ఎమినిటీస్ ఏరియా, ఓపెన్ స్పేస్, గ్రీనరీ, డ్రైన్ల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకొని నేరుగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణ ప్రణాళిక అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే వెంచర్లకు అనుమతులు ఇవ్వాలని, తుది అనుమతుల కోసం తమకు పంపే ముందే ప్రణాళిక అధికారులు సదరు వెంచర్ లను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనల మేరకు లేని వెంచర్లకు అనుమతులు మంజూరు చేయబోమన్నారు. అనంతరం శ్రీనగర్‌లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, మాట్లాడుతూ నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, టీపీబీఓ రసూల్, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు నిర్మించుకోవాలి



బొమ్మువానిపాలెం(కొల్లిపర): గ్రామాల్లో అర్హత ఉన్న వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించుకోవాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామంలో ఆవాస్ దివస్, ఆవాస్ సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పీఎంఏవై(యూ) గ్రామీణ పథకం గురించి అహగాన కల్పించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ సుబ్బారావు ప్రజలకు గ్రామీణ పథకం అర్హతలు, స్టేజ్‌వైజ్ పేమెంట్ వివరించి, లబ్ధిదారులు అడిగిన పలు సందేహాలు గురించి పూర్తి స్థాయిలో వివరించారు. అనంతరం పథకం కింద అర్హత ఉన్న లబ్ధిదారుల పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి రజిని, ఎంపీటీసీ తుమాటి భీమరాణి, ఎంపీడీవో వి.విజయలక్ష్మి, పార్టీ మండల కన్వినర్ అవుతు పోతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.శంకర య్య, బొమ్ము శ్రీనివాసరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, అన్నవరపులంక సర్పంచ్ తోడేటి రాజేశ్వరి, దాసు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం



చైపర్సన్ రాధిక దంపతులతో సచివాలయ ఉద్యోగ సంఘ నేతలు

తెనాలి: డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో మంగళవారం తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన తాడిబోయిన రాధిక రమేష్‌ను ఆమె చాంబర్‌లో కలిసి అభినందించి, సత్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శేషుబాబు, ఏపీజీఎస్‌డబ్ల్యూఎస్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎ.నాగార్జున, మహిళా ఉద్యోగుల వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబున్నీసా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్.ఏడుకొండలు, పి.భాస్కర్, తెనాలి డివిజన్ అధ్యక్షుడు వీరేంద్రప్రసాద్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు తిరుపతిరావు, ఏపీజీఎస్‌డబ్ల్యూఎస్ ఉద్యోగుల సమన్వయకర్త ఆశాదీప్, పి.బేబీ అనూష, కన్నా శశిళ, సీమెచ్ అనూష, ఎ.ప్రవీన్‌కుమార్, ఎం.పృథ్వీరాజ్, ఎం.రత్నరాజు, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పక్కాగా రూపొందించాలి

జేసీ రాజకుమారి

మంగళగిరి: ఓటర్ల జాబితాలను పక్కాగా రూపొందించాలని కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ బి. రాజకుమారి ఆదేశించారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలపై అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులుపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని కోరారు. బీఎల్ఓలతో ఎప్పటికప్పుడు జాబితాలపై చర్చించి ఎలాంటి తప్పులు లేకుండా జాబితాలను రూపొందించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలందరికి తెలిసేలా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు తమ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించిన సమయంలో తమ ఓటును సరి చూసుకోవడంతో పాటు తప్పులుంటే బీఎల్ఓ దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని వివరించారు. ఓటర్ల జాబితాల మార్పులు చేర్పులపై ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించడంతో పాటు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నిర్మల్ కుమార్, ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లక్ష్మీకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, నగర అడిషనల్ కమిషనర్ కె.హేమామాలిని, డెప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల తహసీల్దార్లు జీవీ రామ్‌ప్రసాద్, నాగిరెడ్డి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

పంట కాలువల్లో మురుగునీరు కలవకుండా చర్యలు

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

తాడేపల్లిరూరల్: రైతులకు అవసరాలు తీర్చే పంట కాలువల్లో మురుగునీరు కలవకుండా అన్ని శాఖలు కలసి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, ఇరిగేషన్, డ్రెయినేజ్, కార్పొరేషన్ అధికారులతో సంయుక్త సమావేశం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఎంటీఎంసీ నుంచి ఇతర ప్రాంతాల నుంచి మురుగునీరు పంటకాలువల్లో కలుస్తోంది అనే విషయాన్ని ఇరిగేషన్, కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం తాడేపల్లి కార్పొరేషన్ నుంచి మురుగునీరు ఎలా మళ్లించాలనే విషయంపై ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కనకదుర్గ వారధి రేపల్లె కరకట్ట వెంబడి మురుగునీటిని తరలించే విధంగా కచ్చా డ్రైన్ ఏర్పాటు చేయడం లేని పక్షంలో కార్పొరేషన్, ఇరిగేషన్ డ్రైనేజీ వార్లు చర్చించి అవకాశం ఉన్నచోట మురుగునీటి ట్రీట్‌మెంట్‌ప్లాంట్ ఏర్పాటు చేసేవిధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యను పరిష్కరించాలంటే అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా పనిచేయాలని, ఈ సమస్యపై రెండు మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్, తాడేపల్లి తహసీల్దార్ నాగిరెడ్డి, గుంటూరు ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ మల్లికార్జునరావు, రేపల్లె డివిజన్ ఇరిగేషన్ డ్రైనేజి ఈఈ వెంకటరత్నం, ఇరిగేషన్ కేఎల్‌డబ్ల్యూ డీఈ ప్రసాద్, ఏఈ వనిత, కార్పొరేషన్ డి.ఇ. కృష్ణారెడ్డి, టౌన్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

కార్మిక కర్షక మహా ధర్నాను జయప్రదం చేయండి

తాడేపల్లిరూరల్: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించనున్న కార్మిక కర్షక మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహాధర్నా ప్రచార బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 27, 28 తేదీల్లో విజయవాడ, జింఖానా గ్రౌండ్‌లో జరిగే మహాధర్నాలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, సీపీఎం రూరల్ మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, సీపీఐ నాయకులు తుడిమెల వెంకటయ్య, ప్రజా సంఘాల నేతలు సోలా ముత్యాలరావు, దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి, యనమాల బర్నబాస్, భీమవరపు దశరథరామిరెడ్డి, ఎస్.దుర్గారావు, కె.వెంకటయ్య, పి.లక్ష్మణరావు, కామాక్షి పాల్గొన్నారు.

బాలోత్సవాన్ని జయప్రదం చేయండి

తాడేపల్లిరూరల్: మంగళగిరి- తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయప్రదం చేయాలని బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాఠశాలల ఉపాధ్యాయులకు బాలోత్సవం బ్రోచర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 19, 20 తేదీల్లో మంగళగిరి సమీపంలోని డాన్ బాస్కో హైస్కూల్‌లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బాలోత్సవం నిర్వాహకులు ఎస్‌కే బాజీ సైదా, వై. బాలకృష్ణ, రియాజ్ బాషా, రాజు మాస్టర్, జె.శేషయ్య, బిట్రా రామారావు, అంబేడ్కర్, జ్యోతిపాల్, సింహాద్రి సుమ, ఇ.వెంకటేష్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

రేపల్లె రూరల్: బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ చంద్రావతి తెలిపారు. పట్టణానికి చెందిన 17 సంవత్సరాల బాలిక స్థానికంగా ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతోందన్నారు. ఈ నెల 18న కళాశాలకు వెళ్లిన ఆ బాలిక ఇంటికి తిరిగి రాకపోవటంతో.. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.